# బాల స్వచ్ఛత మిషన్

## పరిచయం

- స్వచ్ఛ్ భారత్ అభియాన్ (క్లీన్ ఇండియా ఉద్యమం)కి మద్దతునిచ్చే లక్ష్యంతో 2014, నవంబర్ 14న బాల్ స్వచ్ఛత మిషన్ ఆరంభించబడింది.
- సమీకృత శిశు అభివృద్ధి సేవలులో అంగన్‌వాడి కేంద్రంల లోపల మరియు చుట్టు ప్రక్కల పారిశుద్ధ్యం ఒక ముఖ్యమైన భాగం. ఎందుకంటే ఆరేళ్ల లోపు పిల్లలు, గర్భిణిలు మరియు పాలిచ్చే తల్లులకు ఆరోగ్యం మరియు పోషకాహారాలు అందచేసే కేంద్రం. ఈ గ్రూపు కూడా ఇన్‌ఫెక్షన్స్‌కి గురి అయ్యే అవకాశం ఎక్కువే. కాబట్టి పై లక్ష్యాల్ని సాధించటానికి, ఈ కింది యంత్రాంగం అమల్లో ఉండాల్సిన అవసరం ఉంది:




**1. శుభ్రమైన అంగన్‌వాడీలు**

- అంగన్‌వాడి కేంద్రం భవంతి నేల సిమెంట్‌తో, టైల్స్‌తో, లేదా రాతితో నిర్మించబడి ఉండాలి.
- అంగన్‌వాడి కేంద్రం ప్రాంగణంలో కావల్సినంత వెలుతురు, గాలి ప్రసరిస్తుండాలి.
- వీలైనంత త్వరగా పగుళ్లు, గరుకు ప్రదేశాలు, తెరుచుకున్న జాయింట్లు మొదలైనవి వీలైనంత త్వరగా మరమ్మతు చేయబడి, క్రమబద్ధంగా తనిఖీ చేస్తుండాలి.
- పైకప్పులు మరియు గోడల నుంచి సాలీ గూళ్లని క్రమబద్ధంగా తొలగించాలి హామీవహించాలి.
- ప్రతి రోజు నేలను శుభ్రపరచడంతో పాటు చాపల్ని కూడా శుభ్రంచెయ్యాలి లేదా నిశ్చయపరచు.
- కీటకాలు ప్రవేశించే రంధ్రాలు, కాల్వలు మరియు ఇతర ప్రదేశాల్ని మూసివేయాలి.

**2. పరిశుభ్రమైన పరిసరాలు**

- అంగన్‌వాడి కేంద్రం చెత్తా చెదారాల్ని మూత ఉండే చెత్తబుట్టలో సేకరించబడి, కంపోస్ట్ గుంతలో పడవేయలి.
- వ్యర్థాల్ని క్రమానుగతంగా పడవేయటం మరియు ఖాళీ చేయబడిన చెత్తబుట్టని డిస్‌ఇన్‌ఫెక్టెంట్‌తో ప్రతీరోజూ కడగాలి మరియు తదుపరి ఉపయోగించటానికి ముందు ఆరనివ్వాలి.
- దోమల పునరుత్పత్తిని నివారించటానికి అంగన్‌వాడి కేంద్రం, మరుగుదొడ్డి ప్రాంతం, చేతి పంపుల దగ్గర చుట్టూ నీరు నిల్వ కాకుండా చూడాలి.
- అంగన్‌వాడి వంట గది నుండి వచ్చు మురికి నీటిని ఒక కాలవ ద్వారా కిచెన్ గార్డ్ లోనికి ఇంకకుండా బయటకు మరలించ వచ్చు.

**3. స్వయం శుభ్రత**

- క్రమంతప్పకుండా తలస్నానం చెయ్యాలి ప్రతి రోజు తల దువ్వుకోవాలి. పేలు, ఈపి లేకుండా మీ జుట్టుని పరీక్షించుకోవాల.
- ప్రతీరోజూ ఉదయం మరియు రాత్రి నిద్రించే ముందు సరైన పళ్లును శుభ్రం చేసుకోవాలి.
- ప్రతీరోజూ స్నానం చేయాలి, రోజూ మీ దుస్తుల్ని ఉతకాలి మరియు మార్చాలి.
- తినటానికి ముందు, శిశువు మల విసర్జన శుభ్రం చేసిన తర్వాత, మరుగుదొడ్డిని ఉపయోగించిన తర్వాత, గాయానికి చికిత్స చేసేముందు, చెత్తాచెదారాల్ని తాకిన తర్వాత, చేతుల్ని సబ్బుతో కడుక్కోవాలి. వేళ్ల గోళ్లు సక్రమంగా కత్తిరించుకోవాలి.
- చేతులు మరియు మణికట్టులకు చెందిన అన్ని భాగాల్ని ఒక పద్ధతి ప్రకారం రుద్దుతూ శుభ్రం చేసుకోవాలి.
- కలుషిమైన మట్టికి కాళ్లు తగలకుండా ఉండటానికి చెప్పులు లేక బూట్లు ధరించాలి.
- సింకులు మరియు హ్యాండ్ వాష్ సౌకర్యాలు పిల్లల ఎత్తుకి తగ్గట్టుగా ఉండాలి మరియు అంగన్‌వాడి కేంద్రంలో క్రమబద్ధంగా శుభ్రం చేస్తుండాలి.

**4. పరిశుభ్రమైన ఆహారం**

- ఆహారాన్ని తయారు చేయటానికి మరియు వడ్డించటానికి ఉపయోగించే అన్ని పాత్రలన్నిటిని డిటర్జెంట్‌ని ఉపయోగిస్తూ నీటితో కడగాలి.
- గోధుమలు, వరి వంటి తృణ ధాన్యాలు గాలి చొరబడని పాత్రల్లో లేదా గోనె సంచుల్లో ఉంచాలి.
- టి.హెచ్.ఆర్.ని ఒక శుభ్రమైన ప్రదేశంలో భద్రపర్చాలి మరియు తేమ తగలకుండ ప్లాస్టిక్ షీల్‌లను కప్పాలి.
- గోడలకు దూరంగా ఆహార సామగ్రిని ఒక దానిపై మరొక దాన్ని ఉంచటానికి చెక్కతో చేసిన ప్లాంక్‌ని ఉపయోగించాలి.
- తాజా సరుకుని ఉపయోగించటానికి ముందు పాత సరుకుని వాడాలి.
- ఆహారం, నూనె మరియు నీటిని నిలవుంచడానికి రసాయన పాత్రల్ని ఉపయోగించరాదు.
- పొడుగు గరిటెల్ని ఉపయోగించి ఆహారాల్ని వడ్డించాలి.
- వండటానికి ఉపయోగించే పదార్థాలు కల్తీ మరియు కీటకాలు ఎట్టి పరిస్థిలోను లేకుండా ఉండేలా వహించాలి.
- విషపూరితాలు /విషం/డిస్ఇన్‌ఫెక్టెంట్స్ కిచెన్ ప్రాంతంలో ఉంచకూడదు.

**5. శుభ్రమైన తాగునీరు**

- ఆహార ఉత్పత్తుల్ని శుభ్రం చేయటానికి ఉపయోగించే నీరు వాటిని కలుషితం చేసేదిగా ఉండరాదు.
- నీటిని భద్రపరిచే ట్యాంకులు/బకెట్లని క్రమానుగతంగా శుభ్రం చేయాలి.
- సురక్షితమైన తాగునీరు లభ్యం కావాలి మరియు వాటిని పాత్రల్లో ఉంచాలి. కంటైనర్లకు కొళాయిలు అమర్చవచ్చు.
- కంటైనర్ల నుంచి నీటిని తీసుకునేటప్పుడు చేతుల్ని ముంచరాదు.
- వాటర్ ఫిల్టర్లు/ప్యూరిఫైర్లని ఉపయోగించినట్లైతే, శుభ్రం చేయటానికి నిర్దేశించిన ఆదేశాల్ని అనుసరించాల్సిన అవసరం ఉంది.
- వండటానికి, తాగటానికి ముందు ఉపయోగించటానికి నీటిని మరిగించటం అనేది నీటిని శుద్ధి చేయటానికి ఒక సురక్షితమైన మరియు సులభమైన పద్ధతి.

**6. శుభ్రమైన మరుగుదొడ్లు**

- ప్రతీరోజూ ఉదయం మరియు పిల్లలు ఉపయోగించిన తర్వాత మరుగుదొడ్లని శుభ్రం చేయాలి మరియు అన్ని వేళలా శుభ్రంగా ఉంచాలి.
- మరుగుదొడ్డి సమీపంలో సౌకర్యవంతమైన చోట ఉంచాలి.
- మరుగొడ్డికి నీటి సరఫరా క్రమబద్ధంగా ఉంచాలి.
- కారుతున్న కొళాయిల్ని తనిఖీ చెయ్యాలి.
- పిల్లలకు అనుకూలంగా ఉండే మరుగొడ్లకు ప్రాధాన్యత ఇవ్వాలి.
- పిల్లలకు అనుకూలంగా ఉండే మరుగుదొడ్లకు ప్రధానమైన పరిగణనలు ఈ కింది విధంగా ఉన్నాయి:
    - పిల్లలకు ఏకాంతం, గోడలపై అందమైన పెంపుడు జంతువుల బొమ్మలు, బాలురు, బాలికలకు వేర్వేరుగా మరుగుదొడ్లు, మరుగుదొడ్డి లోపల శుభ్రత సదుపాయాలు ఏర్పాటు చేయటం.